# పూజారిణి

- ఎన్.హరిప్రియ



సముద్రపు ఒడ్డునే కూర్చుని చేతుల్ని వెనకగా చాచి ఇసుకలో ఆన్చి సముద్రంలో ఎగిసి పడుతున్న ఉధృత కెరటాలను తదేకంగా చూస్తున్న తపస్య తన భుజాలకు తగిలిన స్పర్శతో తలను వెనక్కు విరిచి చూశాడు.

మోహిని....

తన రెండు చేతుల్ని తన రెండు భుజాల మీద మృదువుగా నొక్కిపెట్టి తన మీదికే వంగిచూస్తోంది.

ఆ చూపుల్లోని చురుకైన మెరుపులే తనని మెస్మరైజ్ చేసిన వశీకరణ మంత్రం...

స్వచ్ఛమైన తెల్ల గులాబీ వికసించినట్లు నవ్వింది.

ఆ నవ్వే.... తన హృదయంలో సహస్ర సమ్మోహనాస్త్రాలను సంధించి తనలో నిద్రాణమై ఉన్న వలపుతేజాన్ని తట్టి లేపింది.

"ఏమిటీ?.... ఉన్నపాటున రమ్మని వెంటవెంటనే అన్నిసార్లు ఫోన్ చేశావ్?"

తేనెకుండ లాంటి కంఠం నుండి అమృతాన్ని ఊరించే పెదవులను దాటి సముద్ర కెరటాల్లా గలగల దుముకుతూ దూసుకువచ్చాయా అమ్మాయి నోటి నుండి ప్రశ్నలు.

సముద్రంలో నుండి ప్రతిఫలిస్తున్న సూర్య కిరణాల తాలూకు తళతళలు ఆ అమ్మాయి ముఖారవిందంపైనా, కదిలే పెదవులపైనా, మధ్యమధ్యలో ప్రత్యక్షమయ్యే తెల్లని పలు వరుస మీదా పడి విశ్లేషిస్తూ వింత కాంతులీనుతుంటే.... వాటినే పరవశంగా తన్మయత్వంతో చూస్తున్నాడు.

"ఔనూ... ఒంటరిగా సాగరతీరాన కూర్చుని నన్నిక్కడికే రమ్మని ఫోన్ చేశావేమిటి? ఎప్పుడూ ఇంకెక్కడికో రమ్మనేవాడివి,.... లేదా నువ్వే వచ్చేవాడివి కదా?" అతని ముంగురుల్ని అల్లరిగా చెల్లాచెదురుచేస్తూ అడిగింది.

".... మునగబోతున్నవాణ్ణి కదా?!... సముద్రపు ఒడ్డు అయితే అనుకూలంగా ఉంటుందని...." రెండు చేతుల్ని పట్టుకుని భుజాల మీద నుంచి ముందుకు లాక్కుంటూ ఆమె కళ్ళల్లోకే చూస్తూ అన్నాడు.

అలా లాగటంతో అతని వీపు మీద మోహిని భారమంతా పడి తన చేతులు అతని మెడను పూలదండ అలంకరించినట్లు చుట్టుకున్నాయి.

"ఊ... అయితే ... ఇంకా ప్రారంభంలోనే ఉన్నావన్న మాట...." రెండు చేతుల్తో అతని మెడను బిగించి అతని మెడ వొంపులో తన చుబుకాన్ని ఇరికిస్తూ అల్లరిగా అన్నది.

తపస్య మౌనం వహించాడు.

"ఏయ్.... ఏమిటా తపస్సు?... భగ్న ప్రేమికుడిలా.... ప్రేమలో నిండా మునిగిన వాళ్ళం.... ఇంకా మునిగేదేముంది? ఇక తేలటమే తరువాయి కదా తపస్యా?...." తన్మయత్వంతో గుసగుసగా అన్నది.

అప్పుడూ నోరు విప్పలేదు తపస్య!

"ఏమిటీ మౌనం? ఎందుకీ ధ్యానం?' ఒక్క ఉదుటన ముందుకు దూకి అతని ఒళ్ళో వాలుతూ పరిహాసంగా అన్నది.

ఆమె ముఖంలోకే తదేకంగా చూస్తూ పెదవులు విడీ విడివడకుండా నవ్వాడు. అతని

మనసు మాత్రం తీవ్ర సంఘర్షణకు లోనై ఆలోచనలతో సతమతమవుతూంది.

మోహిని....

సౌందర్యాల ముద్ద... సొగసుల ఖని...

లక్ష్మీ సరస్వతుల మానస పుత్రిక....

ఐశ్వర్యవంతుల గారాల పట్టి....

అన్నిటినీ మించి .... తన కోసమే.... కేవలం తన కోసమే పుట్టిన వరాల దేవత....

ఆ అమ్మాయి సన్నిధే.... తనకు పెన్నిధి...

ఆమె స్పర్శ హిమవన్నగపుటంచులను తాకినట్లు, మనసును మంచుముక్క స్పృశించినట్లు, ఆమె సమక్షం చల్లని మలయ సమీరం అనుభవించినట్లు అనుభూతుల్ని కలిగిస్తాయి.

ఆ అమ్మాయి ప్రేమానుబంధంలో చిక్కుకునే బంధువుల్లోని ఎందరో దగ్గరి అమ్మాయిల్ని, ప్రేమించామని ముందుకు దూకిన అందమైన అమ్మాయిల్ని, కోరినంత కట్నం, అడిగినన్ని లాంఛనాలు, ఘనంగా సారెలు ఇస్తామని వచ్చిన సంబంధాలను, చివరకు తననే ప్రాణప్రదంగా ప్రేమించి ఆరాధించి, తన మనసు బైటపెట్టి అర్థించిన తన్మయిని సైతం కాదన్నాడు.

"మనం ప్రేమించేవాళ్ళకంటే .... మనల్ని ప్రేమించేవాళ్ళే నిజమైన ప్రేమికులురా. అదే అసలైన ప్రేమ..." అనీ,

"నువ్వు కాదంటే ఆ అమ్మాయికి లైఫే లేదట్రా. నిన్ను తప్ప ఎవరినీ అంగీకరించదట. అసలు పెళ్ళే చేసుకోదట" అనే ఫ్రెండ్స్, ఆత్మీయులు, అభిమానులు నచ్చజెప్పి, ఒప్పించాలని ఎంత ప్రయత్నించినా...

"ఇంకెవరినీ అంగీకరించకపోతే... పెళ్ళాడకపోతే... పోనీ... పోతేపోనీ నాకేమి బాధ?!" అని జోక్‌గా తీసుకున్నాడేగానీ ఏ ఒక్కరి కోసమూ మోహినిని వదులుకోవటానికి ఒప్పుకోనుగాక ఒప్పుకోలేదు.

మోహినే తనకు ప్రాణం... కాదు కాదు .... పంచప్రాణాలు... కాదు... ఆరు ప్రాణాలు.

తను పుట్టింది మోహిని కోసమే. తన కోసం ఏమైనా చేస్తుంది. తనే తనకి ప్రాణం....

"ఏయ్! మాట్లాడు. ఏంటా పరధ్యానం?" కుదిపేస్తూ అడిగింది.... లేచి కూర్చుంటూ.

"తను చెప్పేది విని.... ఈ అమ్మాయి తట్టుకోగలదా అసలు?....' సంశయం కాసేపు సతమతం చేసిందతన్ని.

అయినా.... చెప్పక తప్పదు. అందువలన పరిష్కారమార్గం దొరకటమే కాదు, మనసులో రగులుతున్న బాధ కూడా చల్లారుతుంది.

తపస్య ఆలోచిస్తున్నాడు....

పాదాలను సముద్రపు నీరు తడిపేలా అన్ని దూరంగా సముద్రంలో నుండి ఇంతెత్తున లేచి ఉధృతంగా దుముకుతూ ఒడ్డువైపు ఉరుకుతున్న కెరటాలతో పాటు నిండు కుండలా తొణక్కుండా నింపాదిగా, నిశ్శబ్దంగా, గంభీరంగా నడిచి వస్తోన్న అలలనూ తదేక దృష్టితో చూస్తూ చేతికి దొరికిన చిన్నచిన్న గవ్వల్ని, వాటితో పాటు కలిసి వచ్చే తడి ఇసుక ముద్దల్ని సముద్రంవైపుకి నీటిలో పడేలా నెమ్మదిగా విసుర్తూ ఆలోచిస్తున్నాడు...

అతని హృదయం సముద్రపు కెరటంలా ఎగిసి పడుతూ .... ఇప్పుడో ఇంకాసేపట్లోనో ఝల్లున వర్షించే మేఘంలా ఉంది...




ఆ సంధ్యా సమయంలో పగలంతా నిర్విరామంగా ప్రకృతిని, ఏలి, అలసిన కర్మసాక్షి పడమటి కనుమల్లోకి నీరసంగా జారుకుంటున్నాడు... విశ్రాంతి తీసుకుని సేద తీరేందుకు.

సముద్రపు ఆవలి అంచుల్ని వంగి తాకుతున్నట్లు కనిపిస్తున్న ఆకాశం నిండా ఆషాఢ మేఘాలు కమ్ముకుని ఇంకొద్ది క్షణాల్లో విలపించబోయే హృదయంలా ఉంది.

చుట్టూ కమ్ముకొస్తున్న నల్లని మేఘాలు ఎర్రగా రగులుకుంటున్న కొలిమిలో నుండి అప్పుడే తీసిన ఉక్కు ముక్కలా వెలుగుతున్న భాస్కరుని తేజస్సుని పూర్తిగా కనుమరుగు చెయ్యలేక పోతున్నాయి. వెలుతురు చీకట్ల సంగమం ఆకసాన సప్తవర్ణాలు సృష్టిస్తోంది.

"ఏయ్ తపస్యా!... ఏమిటీ పరలోక ధ్యానం? కొంపతీసి... ఇంకెవరినైనా మోహించావా?" ముక్కుపట్టి పిండుతూ అడిగింది.... చిలిపిగా చూస్తూ.

అప్పుడు విప్పాడు నోరు తపస్య.

"ఔను మోహినీ... ఇం.... కొ.... క.... ర్ని.... ప్రేమించాను..."

"పిచ్చి పిచ్చిగా మాట్లాడావంటే చంపేస్తాను. నా సంగతి తెలుసుగా?' షర్ట్ ఒడిసి పట్టుకుని సీరియస్‌గా కళ్ళలోకి చూస్తూ కోపంగా అడిగింది.

ఆమె చర్యలకి తపస్యకు కోపం రాలేదు.

ఇంకొకర్ని తలచినా సహించలేనంతగా మోహిని తనను ప్రేమిస్తున్నందుకు పొంగిపోతూందాతని హృదయం. అదే తనక్కావలసింది. తనను సిన్సియర్‌గా ప్రేమిస్తున్నదనేందుకు ఆ ఒక్క నిదర్శనం చాలు. తనక్కావలసింది ఆ సిన్సియారిటీయే.

తన జన్మ ధన్యమైనట్లే.

ఉప్పొంగి పోతూందాతని మానసం.... ఆనంద తరంగిణియై....

"నిజం మోహినీ...." ఆమె కళ్ళల్లో కసిని వెతుకుతూ అన్నాడు.

అతని షర్ట్ పట్టుకు లాగుతూ అడిగింది.

"ఎవరు?... ఎవర్ని ప్రేమించావ్? నిజం చెప్పు".

అప్పటికే ఆమె కళ్ళు కెంపులయ్యాయి.

"నిజం చెప్తే... నువ్వు తట్టుకోలేవేమో..."

"స్టాపిట్... ముందు అసలు విషయం చెప్పు..." టెన్షన్‌తో గయ్యిమంది.

డాక్టర్ జి. గణేశ్, బి.ఎన్.వై.ఎస్.



# సమస్యలకి మూలం మలబద్ధకం

ప్రొద్దున్నే లేచిన దగ్గర్నుంచీ మనం ఫ్రెష్‌గా ఉండడానికి ఫ్రీగా మోషన్ అవ్వడం చాలా అవసరం. చాలామందికి రెండు మూడు రోజులకు గానీ అవ్వదు. కొందరికి చాలా కష్టపడవలసి వస్తుంది. మరి కొందరికి మలద్వారం వద్ద దురద, నొప్పి, రక్తం, జిగట పడడం ... వగైరా వంటి సమస్యలు ఉంటాయి. వీటన్నింటికీ ముఖ్య కారణం మలబద్ధకం. మలబద్ధకానికి ముఖ్య కారణం సరైన ఆహారం సరైన విధంగా/పద్ధతిలో తీసుకోకపోవడం. ఆహారంలో డైటరీ ఫైబర్ అనగా పీచుపదార్థం లోపించడం.

**దీని పర్యవసానం :**

ఆకలి మందగించటం, తలనొప్పి, నీరసం, చిరాకు, ఏ పనిపైనా ఆసక్తి లేకపోవటం, కడుపునొప్పి వగైరా.

**దీనికి ఆహార దృష్ట్యా పరిష్కారం :**

- ప్రొద్దున్నే లేచిన వెంటనే 3,4 గ్లాసుల మంచినీళ్ళు త్రాగడం, అటుపై కడుపుపై గోరువెచ్చని నూనె రాసి (కొబ్బరినూనె), కడుపు బొడ్డు భాగం మునిగేటట్లు కటి స్నానం 20 నిముషాలు చేయడం.
- రోజూ క్యారెట్ రసం రెండుసార్లు (గ్లాసులు) తీసుకోవడం.
- ప్రొద్దున్నే ఒక అరటిపండు తినడం (ఖాళీ కడుపుమీద పసుపుది).
- ఆహారంలో నూనె పదార్థాలు, వేపుళ్ళు, మైదా, స్వీట్లు, మాంసాహారం తగ్గించడం.
- ఆహారంలో ఆకుకూరలు, గ్రీన్ సలాడ్స్ అంటే క్యారెట్+బీట్‌రూట్+ముల్లంగి+బీర దోసకాయ మొదలగునవి కొద్దిగా ఉప్పు+నిమ్మకాయ లేదా కొద్దిగా బెల్లం కలిపి 100 గ్రాములు తినడం.
- మొలకెత్తిన విత్తనాలు అనగా మినుములు+వేరుశెనగలు నానబెట్టినవి తినడం.
- ఫలాల్లో ముఖ్యంగా బొప్పాయికాయ, బత్తాయి, సపోటా, అరటిపండు (పసుపుది) తినాలి.
- ఇవే కాక, రోజూ కడుపు ఖాళీ చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.
- కొంతమంది దీనికి సరిగ్గా సమయం కేటాయించరు. వినడానికి సిల్లీగా ఉన్నా ఈ పరిస్థితి క్రమేణా చాలా సమస్యలకు దారితీయగలదు.
- దుంప పదార్థాలు, పిండి పదార్థాలు వగైరాలు (పచ్చళ్ళు) బాగా తగ్గించాలి.
- శరీరానికి తగిన శ్రమ ఉంటే, జీర్ణశక్తి బాగా వృద్ధి చెందుతుంది. దీనివల్ల తిన్నది సరిగ్గా ఇమడడమే కాక, అనవసర వ్యర్థ మలినాలు సునాయాసంగా బయటికి పంపబడతాయి.
- ఎంత తిన్నాం అన్నది కాదు ముఖ్యం. ఏమి పోషకాహారం తిన్నాం అన్నది ఎంతో ముఖ్యం.

ఈ శీర్షికలో డాక్టర్ గణేశ్ స్త్రీ, పురుషులకి, పిల్లలకి సాధారణంగా వచ్చే అనేక రకాల వ్యాధులకి ఔషధంగా ఆహారం ఎలా తీసుకోవాలో పాఠకులకి వివరిస్తారు. మీ అభిప్రాయాల్ని, ప్రశ్నలని నేరుగా డాక్టరుగారి ఈ క్రింది చిరునామాకు రాయవచ్చు.

డాక్టర్ జి. గణేశ్, బి.ఎన్.వై.ఎస్. (మంగుళూరు)
హర్షిత ఆక్యుపంక్చర్ మరియు డైట్ క్లినిక్
నెం. 17-105, శ్రీ పంచవటి, కమలానగర్,
చైతన్యపురి బ్రిడ్జి దగ్గర, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్ - 500070
ఫోన్ : 24151759 (క్లినిక్), 24033161 (ఇల్లు)
సెల్ : 0-98490-62333, 9440-229230

"సరే విను.... నేను .... ప్రేమించాను.... నా జీవితాన్ని... నువ్వేగా నా జీవితమంటే".

"యూ... బ్లడీ...." అంటూ సుడిగాలిలా అతన్ని చుట్టేసి ఊపిరాడని ముద్దుల్తో ముంచేసింది.

ఆలోచనా స్రవంతిలో మునిగి సతమతమవుతున్న తపస్యకి ఇదేమీ పట్టటం లేదు. స్పందన లేని నిర్నిమేషుడుగా ఉండిపోయాడు.

సముద్రపు అలజడి సర్దుకున్నట్లే సర్దుకుని మళ్ళీ చెలరేగుతోంది. అందులోని అల్లకల్లోలం కాసేపైనా సర్దుకుంటుంది గాని, అతని ఆలోచనా స్రవంతికి మాత్రం కొద్ది క్షణాలైనా ఆనకట్ట పడటం లేదు. అతని మనసులో చెలరేగిన కల్లోలం శాంతించటం లేదని అతని వాలకం, నిశ్చలతే చెప్తున్నాయి. పెరిగిన క్రాప్, పెరిగిన గడ్డం, నలిగిపోయి మాసి మురిగ్గా ఉన్న బట్టలు, ఇంకా ముప్ఫైకి చేరని వయసు గల ఆరడుగుల శరీరంలో దాగిన గుప్పెడంత గుండెలో ఎడతెగని ఆకాశమంతటి ఆలోచనా సముద్రం....

ఉధృతమైన చలి నరాలను సైతం వణికిస్తున్నా... టెన్షన్‌తో కూడిన వేడి అతని మనసును ఏ మాత్రం చల్లబరచలేకపోతూంది. సముద్రపు హోరుతో పాటు డాక్టర్ మిత్రా చెప్పిన విషయం ఆకాశపు అలజడిలా అతలాకుతలం చేస్తూంది.

"చూడు తపస్యా!.... నీకెలా చెప్పాలో నాకు అర్థం కావటంలేదు. చెప్పటానికి కూడా నాకు మనస్కరించటంలేదు. కానీ, చెప్పక తప్పదు. నీకీ చిన్న వయసులో ఇంత పెద్ద కష్టం రావటం... నిజంగా దురదృష్టం. నీకు కిడ్నీల్లో ఒకటి పూర్తిగా చెడిపోయింది... రెండోది బాగా వీక్‌గా వుంది.... అని రిపోర్టులో తేలింది. ఇది ఇలాగే కొనసాగితే నువ్వు ఎంతో కాలం...."

"డా.... క్ట.... ర్...." భూనభోంతరాళాలు దద్దరిల్లేలా కేకపెట్టాడు.

న్నో.... తను బ్రతకాలి. బ్రతికి తీరాలి.... తన కోసం కాదు... తనను పిచ్చిగా ప్రేమించిన మోహిని కోసం.... బ్రతికి వుండాలి.... నిండు నూరేళ్ళూ...

ఉద్వేగంతోనో, బాధతోనో ... అప్పటికప్పుడే ఉబికివచ్చిందో కన్నీటిబొట్టు.... దాని వెంట మరొకటి... బరువుగా జారుతున్నాయి.

"డోంట్ వర్రీ మిస్టర్ తపస్యా, ప్రతి మనిషికీ రోగాలున్నట్లే ప్రతి రోగానికీ మార్గముంది".

ధైర్యం పుంజుకుంటున్న కన్నీటిబొట్లు ఘనీభవించాయి. కళ్ళల్లో ఆశ ప్రతిఫలించింది. తటాల్న రెప్పలెత్తి చురుగ్గా చూశాడు. డాక్టర్ చెప్పుకుపోతున్నాడు.

".... దీనికి ఒకటే మార్గం. ట్రాన్స్‌ప్లాంటేషన్! ఈ స్థితిలో నేను చెయ్యవలసిన దాని కంటే నువ్వు ఏర్పాటు చేసుకోవలసిందే ఎక్కువ వుంది. ఈ ట్రీట్‌మెంట్ జరగాలంటే రెండు కావాలి. ఒకటి, కిడ్నీ ఇచ్చే దాత, రెండు లక్షల్లో కావలసిన కరెన్సీ.



*హీరోయిన్ గజాలా ఫ్లాప్‌లను, హిట్లను ఒకే తీరుగా తీసుకొనే మానసిక స్థితికి చేరుకొంది. 'ఫూల్స్' 'తొట్టిగ్యాంగ్' వంటి చిత్రాలు నిరాశపరిచినా వెరవడం లేదు. ప్రస్తుతం రోహిత్ సరసన నటిస్తోన్న గజాలా పెద్ద, చిన్న హీరోలనే పట్టింపులు తనకు లేవని చెబుతోంది. జీవితంలో వ్యక్తిగత దెబ్బలు ఎదుర్కొంటున్న గజాలా ఇటీవల కాలంలో మానసికంగా కాస్త పరిణతి చెందినట్లు కనిపిస్తోంది.*

ఎలాగైనా ఈ రెంటినీ ఎరేంజ్ చేసుకున్నావంటే నా వంతు సహకారం అందించి నిన్ను బ్రతికించే ఏర్పాటు చేస్తాను. అదీ.... నీ పరిస్థితి పూర్తిగా తెలిసినవాణ్ణి గనుక ఇంతగా చెప్తున్నాను".

అంత బాధలోనూ నవ్వొచ్చింది తపస్యకి. కిడ్నీ ప్లస్ కరెన్సీలుంటే బ్రతికించే ప్రయత్నం చేస్తాడట. మాంసం మార్కెట్ కబేళాలో కండలు కొనుక్కున్నంత తేలిగ్గా చెప్పాడు... కిరాణా దుకాణంలో కనీసం సరుకుల కోసం అప్పు పుట్టించే కెపాసిటీ కూడా తనకు లేదే!? మరెలా? ... ఎలా బ్రతకాలి తను?

అప్పుడు గుర్తొచ్చింది మోహిని... ఆకాశంలో దట్టంగా నల్లమబ్బులు కమ్ముకున్న గాఢాంధకారంలోంచి చీల్చుకువచ్చిన మెరుపు తీగలా. ఇంకేమీ ఆలోచించకుండా వెంటవెంటనే ఫోన్లు చేశాడు.... ఆమె గుండెల్లో తలదాచుకుని బాధనంతా వెళ్ళగ్రక్కి... ఆమె ఓదారుస్తూ ధైర్యం చెప్తూంటే స్వాంతన చెందాలి. ఉపశమనం పొందాలి. నిజంగా ఓదార్పుని మించిన మంచి గంధం మరేముంటుంది? అప్పుడుగానీ తనలో చెలరేగుతున్న సెగలూ, పొగలూ చల్లారవు...

"భలేగా జోకావు తపస్యా..." అతన్ని పూర్తిగా మీదికి లాక్కుంటూ అన్నది.

"కానీ... పూర్తిగా విను మోహినీ..." ప్లీజింగ్‌గా అన్నాడు.

"సరే... చెప్పు...' బుద్ధిమంతురాలిగా అన్నది.

విషాదాంతమని తెలిసీ కథ ప్రారంభించటం కన్నా బాధాకరమైనది వేరొకటేదీ వుండదేమో... అంతా వివరించి చివరగా అన్నాడు.

"నాకంటే ముందుగానే ... మృత్యువు నన్ను ప్రేమించి.... నన్నోడించింది మోహినీ..."

ఎగిరిపడుతూ ఒక్క ఉదుటున లేచి కూర్చుంది.

"బాధపడుతున్నావా మోహినీ....?" ఆమె ఒడిలో వాలి బాధనీ, ఈ లోకాన్నీ మర్చిపోవాలన్నంత ఆశని మనసంతా నింపుకుంటూ అన్నాడు.

"లేదు తపస్యా.... నా సర్వ సంపదనూ ధారపోసైనా సరే నిన్ను నేను రక్షించుకుంటాను. నా ప్రేమను నిరూపించుకోవటానికి భగవంతుడు నాకు పెట్టిన పరీక్షే కాదు నా ప్రేమ సాక్షికి నిదర్శనం కూడా. ఈ అవకాశాన్ని మహద్భాగ్యంగా స్వీకరిస్తాను. నీకు నేనున్నాను. అధైర్యపడకు...." అంటూ ఆర్తిగా ఒడిలోకి లాక్కుని ఆత్మీయంగా ఓదార్పు గందాలు పూస్తూ... ధైర్యం నూరిపోస్తుంటే .... ఆ అమ్మాయి అనురాగం తనకు ప్రాణం పోస్తుంది.... ఆ అమ్మాయి ప్రేమ తనకు ఆయుష్షును పెంచుతుంది. తనకు భవిష్యత్తునందిస్తుంది.

"నేను నిన్ను ప్రేమించాను తపస్యా.... నిజం.... సిన్సియర్‌గానే ప్రేమించాను. నాకు ప్రేమంటే ఎంత ప్రేమో నీకు తెలుసుగా!? నిన్ను నేను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోటానికి సిద్ధంగా లేను"

వీటిలో ఏదీ జరక్కపోగా.... దూరం జరిగి శూన్యంలోకి అవలోకిస్తోంది.

"మోహినీ!.... ఏమిటలా ఉన్నావు?" పలకరించాడు నెమ్మదిగా.

"........ ఆలోచిస్తున్నాను...."

"ఏమాలోచిస్తున్నావు?" కంఠం నిండా ఆశను నింపుకుంటూ అన్నాడు ముందుకు వంగి.

".... ఇదే మన పెళ్ళయ్యాక జరిగి వుంటే.... నా గతి ఏమయ్యేదా?.... అని" చూపులు మరల్చకుండానే అన్నది.

అతని తను, మనః ప్రాణాలన్నీ ఒకేసారి మంచుగడ్డగా గడ్డకట్టుకు పోయాయి.

"నేను నిన్ను ప్రేమించింది నిజమే. కానీ.... ఆ ప్రేమ కోసం త్యాగం పేరుతో నా బ్రతుకునే బలిపెట్టుకోవడం.... నాకిష్టం లేదు. అంతటి తపనగానీ, శక్తిగానీ నాకు లేవు. నాకు ప్రేమంటే ఎంత ప్రేమో.... కష్టాలంటే కూడా అంతే భయం. లైఫంతా తీపినే కోరుకునేదాన్ని. కష్టాలను అనుభవించటానికి సిద్ధంగా లేను...."

దూరంగా ఎక్కడో పిడుగుపడిన శబ్దం.....

నల్లటి మేఘాన్ని దుప్పటిలా కప్పుకున్న ఆకాశం కన్నీటి ధారలతో రోదించటానికి సిద్ధంగా ఉంది. చీకటి దట్టంగా ప్రకృతినంతా కమ్మేసింది.

"నీ ఎడబాటు సంభవిస్తే నేను


ఆటవిడుపు
పిల్లల సచిత్ర మాస పత్రిక
ఏప్రిల్ 2003
సంచిక

మార్కెట్‌లో విడుదలైంది
చదవండి! చదివించండి!!



## మాతృమూర్తి

*బాలీవుడ్ టాప్ హీరోయిన్ మాధురీ దీక్షిత్ అమెరికాలోని డెన్వర్ హాస్పిటల్లో పండంటి మగబిడ్డను ప్రసవించింది. మాధురీ దీక్షిత్‌కు డెలివరీ టైమ్‌ను డాక్టర్లు ఏప్రిల్లో ఇవ్వటం జరిగింది. కానీ మార్చిలోనే బిడ్డను ప్రసవించింది. బిడ్డను ప్రసవించడానికి మాధురీ దీక్షిత్ ముంబయిలోని తన తల్లిదండ్రుల వద్దకు రావాలనుకుంది. కానీ డాక్టర్స్ ఇచ్చిన సమయానికి ముందే భర్త శ్రీరామ్ నెనేతోపాటు పలువురు డాక్టర్ల బృందం మాధురీ బిడ్డను సురక్షితంగా వెలుపలికి తీసుకొచ్చారు. మాధురీ ఆమె కుమారుడు ఆరోగ్యంగా ఉన్నారు.*

పిచ్చిదాన్నయిపోతాను. మనిద్దరం ఒక్కటే. మనల్ని భగవంతుడే కాదు ఏ శక్తీ విడదీయ లేదు" అని పలికిన నోటితోనే అదంతా ట్రాష్ అని చెప్పకనే చెప్పింది... లేచి వెళ్తూ ఆమె చెప్పిన తూటాల్లాంటి మాటలు గుండెను రెండుగా చీల్చి తూట్లు పొడిచాయి.

"కొద్ది రోజుల్లోగా నీ ఆరోగ్యం బాగుపడి, నీ శరీరానికేమీ ఢోకాలేదని డాక్టర్ సర్టిఫికెట్ ఇచ్చాక ... అప్పుడు చెప్పు. వచ్చి నీ చేయందుకుంటాను".

డాక్టర్ తన ఆరోగ్యం గురించి చెప్పినదాని కంటే బాధాకరమైన విషయం, ఊహించని పరిణామం... నిరాశా నిస్పృహలు ఆవరించ బోతున్న కొద్ది క్షణాలకే తపస్య జీవితం అనూహ్యామైన మలుపు తిరిగింది...

"అంతా విన్నాను. నీకు తోడుగా నువ్వు అంగీకరిస్తే... నేనుంటాను. నీ జీవితాన్ని ఆరిపోనివ్వను మిత్రమా..."

ఆమెక్కావలసిన ఆనందాన్ని తన కళ్ళల్లో వెతుక్కుంటూ దగ్గరగా వచ్చింది తనను ప్రేమించి, ఆరాధిస్తూ... తను తిరస్కరిస్తే బ్రహ్మచారిణిగా వుండిపోతానన్న.... త.... న్మ.... యి!

"అయామ్ సారీ.... తన్మయీ... యూ ఆర్ లేట్. నా మనసిప్పుడు నా దగ్గర లేదు. దాన్ని మోహినికి ఎప్పుడో అర్పించేశాను".

ఒకప్పుడు తన ముందు ఆమె మది పుస్తకాన్ని విప్పినప్పుడు తను అయిష్టతను ప్రకటించిన సందర్భం అది.... అలాంటిది మళ్ళీ తనెదుట?...

"త.... న్మ.... యీ...." అస్పష్టంగా గొణిగాడు వింతగా చూస్తూ.

"ఆశ్చర్యంగా వుందా తపస్యా!?... నువ్వంటే నాకు ప్రాణం. నా సర్వస్వం. నీతో కలిసి కొన్నేళ్ళు కాదు, కొద్ది క్షణాలు జీవించినా చాలు. నువ్వొక మూలవిరాట్టువై నిన్ను పూజించుకునే పూజారిణిగా నువ్వున్న చోటులోనే నాకూ స్థానం కల్పించవా?.... అది భువి అయినా, దివి అయినా చివరికి నరకమైనా సరే. ఆ అర్హత ఒక్కటే చాలు. నా జన్మ తరించటానికి. ఆ అర్హత కల్పించలేవా తపస్యా?" భిక్షుకిలా అర్థిస్తోంది. తననే ప్రేమించి ... తనచే తిరస్కరింపబడి యోగినిలా, విరాగినిలా మారి కాలమనే నదిలో ఆగిపోయిన కన్నీటి పడవలా ఉందామె.

డాక్టర్ తన వ్యాధి గురించి చెప్పినప్పుడు అంత తీవ్రంగా దుఃఖం రాలేదు.

మోహిని తిరస్కరించినప్పుడు తన కోసం ఏడుపు రాలేదు.

తను బ్రతకనని తెలిసినప్పుడు తన కోసం ఏడుపు రాలేదు.

తనకి వైద్యం జరిగే అవకాశం లేదు అనిపించినప్పుడు కూడా ఏడుపు రాలేదు.

ఇప్పుడు...

ఇదిగో ఇప్పుడు... తనకు తెలీకుండానే చెలియలి కట్ట తెగి ధారాపాతంగా దుముకుతున్నాయి కన్నీళ్ళు....

పసిబిడ్డను చేరదీసినట్లు దగ్గరకు తీసుకుని ఎదకు హత్తుకుంది 'అమ్మ'లా...

హృదయ కుహరం పునాదుల్తో సహా కదిలినట్లు, పొగిలిపొగిలి చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. ఎద లోతులు కదిలిపోయేలా, గుండె బరువు తీరేదాకా ఏడ్చాడు. బాధ ఉపశమించే దాకా ఏడ్చాడు.

అప్పుడు... అప్పుడుగానీ అతని మనసు ఊరట చెందలేదు.

అతని కళ్ళు తుడిచి ఆత్మవిశ్వాసంతో చెయ్యి పట్టుకుని డాక్టర్ శర్మ దగ్గరికి దృఢవిశ్వాసంతో దారితీసింది తన్మయి...!

"నిన్ను నిన్నుగా ప్రేమించి .... నీ కోసం .... కేవలం నీ కోసమే కన్నీటిబొట్టు రాల్చగల ఒక్క సహృదయం ఉంటే చాలు... ఆ జన్మ ధన్యమే".

ఎక్కడో ఎప్పుడో చదివిన కొటేషన్ గుర్తుకువచ్చి మళ్ళీ కళ్ళు చెమ్మగిల్లాయి తపస్యకు. ❀

